హృదయోపదేశము
హృదయోపదేశము అను ఆధ్యాత్మిక బైబిలు సత్యాలు మీ ఆత్మీయ యాత్రలో తోడ్పడగలవని మేము కోరుతున్నాము.
Email: info@wisdomfortheheart.in | Web : www.wisdomfortheheart.in

# ప్రభువు ప్రార్థన

**యోహాను 17**

**పరిచయము**

యేసుక్రీస్తు యొక్క ప్రార్థనా గదిలోనికి ఈ రోజు నేను మిమ్ములను ఆహ్వానిస్తున్నాను. కుమారుడైన దేవుడు తండ్రి అయిన దేవునితో మాట్లాడుటను మనము తెలికొందాము. విల్లియమ్ బార్క్లె గారు చెప్పినట్లుగా "దానిలో కొన్ని మాటలు మాత్రమే మనము అర్థం చేసికొనగలము" అనే సత్యముతో నింపబడిన ప్రార్థన చేయుచున్నారు.

సిలువపై ఆయన మరణమునకు కొన్ని గంటల ముందు తండ్రికిని మరియు కుమారునికిని మధ్య జరిగిన సుదీర్ఘ మైన చివరి సంభాషణ ఇది. మరణించుటకు సిద్ధపడబోవుచున్న వ్యక్తి చేస్తున్న ఈ ప్రార్థనను తగు జాగ్రత్తతో గమనించవలసి వుంది.

యోహాను సువార్తలో మన అధ్యయనంలో భాగంగా మనం 17 అధ్యాయములోనికి వెళదాము. ఒక రచయిత మాటలలో ఈ అధ్యాయము యోహాను సువార్త మేరకు ***"పరిశుద్ధమైన వాటిలోనికెల్లా పరిశుద్ధమైనది."*** మనము ప్రశాంతముగా దీనిని వినుటకు చెవియొగ్గి, దాని ఆత్మీయ సారాంశాన్ని తెలిసికొందాం. ఈ అధ్యాయము మనలను సంపూర్ణముగా మార్చివేయునని నేను విశ్వసిస్తున్నాను.

మొదటి వచనము గమనించండి.

***"యేసు ఈ మాటలు చెప్పి ఆకాశమువైపు కన్నులెత్తి యిట్లనెను. తండ్రీ, నా గడియ వచ్చియున్నది. నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమ పరచుము..."***

మనము ఈ అధ్యాయములోనికి తలదూర్చే ముందు – "తండ్రీ" అంటూ ప్రార్థించుటకు పూనుకొంటున్న విషయాన్ని గమనించండి. పాత నిబంధనలో గాని, ఇతరత్రా ప్రతులలో గాని, మరెక్కడగానీ, క్రీస్తు భూమ్మీదకు రాకమునుపు ఇశ్రాయేలీయులలో ఏ ఒక్కరైనా "తండ్రీ" అని సంబోధించి యుండలేదని గ్రహించండి.

యేసు కాలములో దేవుని పేరు లేక "యావే" (హెబ్రీ నాలుగు అచ్చులయిన –"యాడ్" "హె" "వావ్" "హె") అనే పదాలు అత్యంత పవిత్రత నిండినవై సామాన్యుడు కనీసం తెలుసుకో దగినవి కానివిగా, వీలైనంత తక్కువగా మాట్లాడదగినవిగా పరిగణించబడేవి. "యావే" అనే పేరు ఎంత పవిత్రమైనదంటే పరిశుద్ధ దినమైన ప్రాయశ్చిత్తదినమున అత్యున్నత మతాచార్యుడు తప్ప మరెవ్వరూ ఉచ్ఛరించదగినది కాదు. యూదు నకలు వ్రాతగాళ్ళు పాత నిబంధన లేఖనములను వ్రాసేటప్పుడు ఆ పేరును వ్రాయవలసివచ్చినప్పుడు తమ వ్రాతను ఆపి, చేతులు కడుగుకొని, కొత్త కలమును తీసుకుని, పేరును వ్రాసి, వ్రాసిన మీదట కలమును మార్చి తిరిగి వ్రాతపనిని కొనసాగించేవారు.

దేవునికి అనేక పేర్లు గలవు– "ఎలోహిమ్" లేక సృష్టికర్త "యెహోవా" లేక రక్షకుడు, "యెహోవా ఈరె" "యెహోవా సబ్బాతు"– కాని ఇప్పుడు 6వ వచనం చూడండి.

***"లోకము నుండి నీవు నాకు అనుగ్రహించిన మనుష్యులకు నీ నామమును ప్రత్యక్షపరచితిని, వారు నీవారై యుండిరి, నీవు వారిని నాకనుగ్రహించితివి, వారు నీ వాక్యము గైకొని యున్నారు." "నీ నామమును నా శిష్యులకు ప్రత్యక్షపరచితినని..."*** అని యేసు చెబుతున్నాడు.

ఇప్పుడు మీరు "నామము" అన్నచోట "లక్షణము" పెట్టుకున్నట్లయితే యేసు నిజముగా తండ్రి యొక్క లక్షణమును ప్రపంచమునకు ప్రత్యక్షపరచియున్నాడు. ఏ యూదుడును అంతకు ముందెన్నడూ తలంచడానికి కూడా ధైర్యము చెయ్యని ఆశ్చర్యకరుడును, పరిశుద్ధుడునైన దేవునిని "తండ్రీ" అని ఉచ్చ రించుచున్నాడని నా విశ్వాసము.

"తండ్రీ" అన్న పిలుపును యేసు 14 నుండి 17 అధ్యాయముల మధ్య 50 సార్లు ప్రస్తావిస్తున్నాడు. యేసు ప్రార్థించునప్పుడెల్లా ఆయన దేవుని ''తండ్రీ'' అని ప్రస్తావిస్తున్నాడు. యోహాను సువార్తలోనే యేసు ప్రాణము తీయగలిగిన మరియు ఎవ్వరూ ఊహించనటువంటి బాంధవ్యమును నూట ఇరవై కన్నా ఎక్కువసార్లు వెల్లడిస్తున్నాడు. ఒకే ఒక్కసారి యేసు ప్రార్థించునప్పుడు దేవుని "తండ్రీ" అని సంబోధించకుండా ప్రార్థించినది ఆయన సిలువలో వ్రేలాడుచూ "...నా దేవా, నాదేవా, నన్నేల విడినాడితివి?" అని బిగ్గరగా కేక వేసినప్పుడు.

ఆయన ఆ సమయములో "తండ్రీ" అని పిలువలేదు. ఎందుకు? ఎందుకనగా ఆ సమయములో యేసునకు మన పాపమంటి ఆయనను తన తండ్రితో సంబంధమును కోల్పోవునట్లు చేసింది. "తండ్రి" అని పిలుచుటయే ఆయనకు దేవునితో ఉన్న సన్నిహిత సంబంధమును తెలియజేయును.

## నాలుగు ప్రత్యేక మనవులు

మీరు చనిపోబోతున్నప్పుడు నీవు ఏమని ప్రార్థిస్తావు? కుమారుడైన క్రీస్తునకు మరియు తండ్రి అయిన యెహోవాకు మధ్య జరిగే సంభాషణలో అతి ఆసక్తికరమైన విషయమును కనుగొనగలము- ఆయన నీ కొరకు మరియు నా కొరకు ప్రార్థిస్తున్నారు.

యేసుక్రీస్తు మీరు మరియు నేను కొన్ని విషయాలను తెలిసికోవాలని ఎంతో ఆసక్తి కలిగియున్నారు. ఈ దీర్ఘమైన ప్రార్థనలో ఆయన నాలుగు ప్రత్యేక మనవులు చేయుచున్నారు. ఆయన ప్రార్థించిన వాటిని గూర్చి మరియు మన ప్రభువు యొక్క నాలుగు బహు ఆసక్తిగల ఆకాంక్షలకు నేను నాలుగు మాటలు చెప్పాలనుకుంటున్నాను.

## మొదటి ప్రార్థన మనవి మన తండ్రితో సన్నిహిత సంబంధము

క్రీస్తు తన తండ్రితో కలిగియున్న సన్నిహిత సంబంధమును నీవు మరియు నేనును కలిగియుండాలని ఆయన ప్రార్థిస్తున్నారు.

మరలా 17వ అధ్యాయము 1-3 వరకు చూడండి.

***"...తండ్రీ, నా గడియ వచ్చినది. నీ కుమారుడు నిన్ను మహిమ పరచునట్లు నీ కుమారుని మహిమపరచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్య జీవము అనుగ్రహించునట్లు సర్వశరీరుల మీదను ఆయనకు అధికారమిచ్చితివి. అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము."***

ప్రార్థన చేయుటకును మరియు ప్రార్థన వినుటకును మధ్య ఒక ప్రత్యేకమైన దానిని గూర్చి నేను చెప్పబోవుచున్నాను. మా కుటుంబ ప్రార్థనలో నా భార్య నన్ను గూర్చి ప్రార్థించునప్పుడు అది నాకెంతో ప్రత్యేకముగా అనిపిస్తుంది. నిన్న రాత్రి నా చిన్న కుమార్తె ప్రభువా, నా తండ్రి బోధించుటకు నీ సహాయము దయ చేయుము" అని ప్రార్థించునప్పుడు-నేను పొందిన అనుభూతిని మాటల్లో వివరించలేను.

ఆయన మీ కొరకు ప్రార్థిస్తున్నారని నేను గుర్తు చేయాలనుకుంటున్నాను. నేను చేసినట్లుగానే మీరునూ ఒక పెన్నును తీసుకొని మీ పేరు ఈ అధ్యాయమంతటా వ్రాసుకోండి:

- 3వ వచనము "నిత్య జీవము పొందునట్లు స్తెఫను నిన్ను ఎరుగును..."
- 8వ వచనము "నీవు నాకు అనుగ్రహించిన మాటలన్నిటినీ నేను స్తెఫనుకు ఇచ్చుచున్నాను; మరియు స్తెఫను వాటిని ఎరిగియున్నాడు. నేను నీ యొద్ద నుండి వచ్చియున్నానని అతను

పూర్తిగా అర్థము చేసుకున్నాడు. మరియు నీవు నన్ను పంపియున్నావని స్తెఫను విశ్వసించియున్నాడు"

- 11వ వచనము "నేనికను లోకములో ఉండను గాని స్తెఫను లోకములో యున్నాడు, మరియు పరిశుద్ధ తండ్రీ నేను నీ యొద్దకు వచ్చుచున్నాను, స్తెఫను నీ నామమున కాపాడుము..."
- ఈ అధ్యాయమంతటా మీ పేరు వ్రాసుకోండి! ఆయన మీ కొరకు ప్రార్థించుచున్నారు! దానిని ఆలోచించండి! ఆయన నా కొరకు ప్రార్థించుచున్నారు... ఆయన నీ కొరకు ప్రార్థించుచున్నారు!

ఆయన దేని కొరకు ప్రార్థించుచున్నారు? మొదటిగా, మీరు తండ్రితో సన్నిహిత సంబంధము కలిగియుండాలని ప్రార్థిస్తున్నారు.

3వ వచనం మరలా చూడండి. నిత్య జీవముకు నిర్వచనము ఈ వచనము అందిస్తుంది.

...ఇది నిత్యజీవము,....

ఈ నిర్వచనము స్వీకరించుటకు మీరు సిద్ధమేనా?

***" అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము."***

క్రొత్త నిబంధనంతటా తండ్రి "దైవత్వము యొక్క నిధి"గా చూపించబడ్డాడు– త్రియేక దేవుని శిరస్సు. తండ్రిని చూపించుట అనగా దైవిక నియమమును మరియు త్రియేకదేవుని ఆలోచనను చూపించడము.

యేసు ఇప్పటికే తాను, తండ్రి సమానమైన దైవత్వము కలవారే అయినప్పటికి తండ్రి యొక్క చిత్తమును చూపుటకు, నెరవేర్చుటకు కుమారుడు వచ్చెననియు తేటపర్చియున్నారు. నేను నా శరీరము తండ్రి చిత్తమునకు విధేయత చూపునట్లు ఎలా తక్కువ మానవుడను కానో అలాగే తండ్రి చిత్తమునకు విధేయుడైనప్పుడు తక్కువ దేవుడను కూడ కాదు.

దేవుని తెలుసుకొనుట అనగా త్రియేక దేవుని తెలుసుకొనుట. యేసుక్రీస్తును తెలుసుకోకుండా నీవు దేవుని తెలుసుకోలేవు.

ఇప్పుడు, తిరిగి "ఇదే నిత్యజీవము..." అన్న దానికి గల ఆసక్తికర నిర్వచనము ఏమిటో చూద్దాం.

ఈ పదప్రయోగము కేవలము సమయానుకూలముగానే అర్థము చేసుకోబడుతుంది. ఒక సామాన్య క్రైస్తవుని– "నిత్యజీవము అంటే ఏమిటి?" అనడిగితే– "అంతము లేకుండా నిరంతరం జీవిస్తూనే, యుండడము" అని చెబుతాడు.

కాదు! నిత్య జీవము అనేది కేవలము సమయమును గూర్చి మాత్రమే కాదు– దుష్టులు కూడా ఎల్లప్పటికీ జీవిస్తారు. ఈ నిర్వచనములోని ముఖ్యమైన పదము "ఎరుగుట"–"వారు నిన్ను ఎరుగుటయే నిత్యజీవము..."!

25, 26 వచనములు చూడండి.

***"నీతి స్వరూపుడవగు తండ్రీ, లోకము నిన్ను ఎరుగలేదు; నేను నిన్ను ఎరుగుదును; నీవు నన్ను పంపితివని వీరెరిగి యున్నారు. నీవు నా యందు ఉంచిన ప్రేమ వారియందు ఉండునట్లును, నేను వారియందు ఉండునట్లును వారికి నీ నామమును తెలియజేసితిని, ఇంకను తెలియజేసెదనని చెప్పెను."***

యోహాను 17వ అధ్యాయము కుమారునికి తండ్రితో గల సన్నిహిత సంబంధము అనే గొప్ప ఆసక్తితో ప్రారంభమై ముగుస్తుంది.

"ఎరుగుట" రెండు గ్రీకు పదాలు తర్జుమా చేయబడ్డాయి ఒక పదము "గినోస్కో" అనగా "అనుభవ పూర్వకముగా మరియు సంబంధము ద్వారా తెలుసుకొనుట" ఇది భార్యభర్తల మధ్య గల శారీరక సంబంధమును గూర్చి తెలియజేసే అనగా "అతడు ఆమెను ఎరిగెను" అన్నట్లుగా వాడబడే పదము. ఏ దాపరికరము

లేకుండుట, సన్నిహిత అనుభవము మరియు లోతైన స్నేహమును గూర్చి తెలిపే పదము ఇది.

మరొక పదము ‘‘ఓయిడా’’, అనగా ‘‘సత్యాల ఆధారముగా ఒకరిని గూర్చి తెలుసుకొనడము.”

యేసు ఏ పదమును ఉపయోగించియుంటారని మీరనుకుంటున్నారు?

ఇక్కడ ‘‘ఓయిడా’’ పదము ఉపయోగించడములో తప్పేమీలేదు, లేక సత్యాలు మరియు నిజాల ఆధారముగా దేవుని తెలుసుకోవడములో తప్పులేదు. దేవుని గూర్చిన నిజము తెలుసుకోవడానికి నేను బైబిలు కాలేజీ మరియు సెమినరిలో పది సంవత్సరాలు గడిపాను. నేను దేవుని సామర్థ్యమును గూర్చి తర్క పూర్వకముగా మరియు దైవత్వములోని హెచ్చుతగ్గులలోని గణాంకములను గూర్చి సంభాషించగలను. నా అనుభవాలను నిరోధించగలిగిన ఆచారముల వంటి తత్వశాస్త్ర జల్లెడయున్నది. లక్షల కొలది అనుభవాలను ఎదుర్కొంటునప్పుడు ప్రారంభ క్రైస్తవులు నేడు ఈ జల్లెడను కోల్పోతున్నారు. ఈ అనుభవాల చక్రాలపై మనము నాశనము వైపు పరుగెడుచున్నాము. నీవు దేవునితో ఏ సంబంధమునూ కలిగియుండకపోయినా దేవుని గూర్చిన నిజాలను తెలిసికొనవచ్చు.

అందుకే యేసు 3 వచనములో “గినొస్కొ” అన్న పదాన్ని ఎంచుకుంటున్నారు. “తండ్రిని సన్నిహిత అనుభవముతో, లోతైన స్నేహముతో మరియు ఏ దాపరికము లేనట్లుగా తెలుసుకొనుటే నిజముగా జీవించుట మరియు నిత్యజీవము” అని ఆయన చెప్పుచున్నాడు.

నిత్యజీవము అనగా ఇప్పుడు సమయమును గూర్చి కాదు– సంబంధమును గూర్చి!

మాల్కొంబు ఫోర్బ్సు అనే ఆయన ముద్రణ యజమాని ప్రపంచములోనే ధనికుడు. ఫ్రాన్సులోని కోటలను పోలిన కోటలను ఆయన ప్రపంచమంతటా కలిగియున్నాడు. అతని సంవత్సరాంతపు విందు ఉన్నతవర్గ మరియు ప్రసిద్ధమైన టీ.వి కార్యక్రమము. అతడు తన స్వంత విమానము నిండా తన స్నేహితులను ఇతర దేశములలోని విందులకు ఒక పిచ్చి అలవాటుగా తీసుకు వెళ్లుతుంటాడు. నేను ఆయనను గూర్చి వార్తలలో చూడడం మరియు వార్తాపత్రికలలో చదవడం ద్వారా తెలుసుకున్నాను. ఆయన చెప్పిన ఒక మాట ఈ అవిశ్వాసి జీవితములోని శూన్యమును గూర్చి తెలియజేస్తుంది. ఆయన ఒకసారి “ఎక్కువ ఆటవస్తువులతో చనిపోయేవాడు గెల్చినట్లు” అన్నాడు.

ఇంకొక మాటలో ఆయన చెప్పినది “జీవితమంటే సంబంధాలు కాదు. ఆస్తులు మరియు సంపదలు!” అని.

కొన్ని వారముల క్రితము నేను మరియు మార్షా ఒక సమావేశములో పాల్గొనుటకు టెక్సాసులోని ఆస్టిన్‌కు వెళ్ళాము. అక్కడకు వచ్చిన వారిలో ఒక ఉపన్యాసకుడు మినిస్టరు మరియు మైర్ అనే జ్ఞానోపదేశ సంస్థతో సన్నిహితముగా కలిసి పనిచేసినట్లు విన్నాము. ఆయన ఈ ఆశ్చర్యకరమైన మాటను చెప్పాడు. “తండ్రి లేకుండా పెరిగిన పిల్లలు ఆట వస్తువులకు బానిసలవుతారు. ఇది పూర్తిగా నూరు శాతం నిజమని నేను నమ్మను!” అన్నాడు.

ఆమెరికాలోని ప్రజలు కార్లు, పడవలు, ఆటబొమ్మలు, బట్టలు, క్లబ్బులు మరియు విందులకు బానిసలగుటకు గల కారణము వాళ్ల తండ్రి వారితో ఎప్పుడు ఆటలాడకపోవడం, బంతి ఆటలో పాల్గొనకపోవడం లేక గాలము వేసి చేపలను పట్టడం వంటి పిల్లల ఆశలు తీరకపోవడం వలననే. ఆ ఖాళీని వారు వీటితో భర్తీ చేసుకుంటుండవచ్చు.

అయితే దీనికి సమాధానము వెళ్ళి గాలము కొనుక్కోవడము కాదు. నిజానికి మీలో అనేకులకు తండ్రి జీవించి ఉండకపోవచ్చు. ఈ పరిష్కారము సమయ పరిమితి లేనిది– నీవు జీవించడములోని అసలైన ఆనందమును అనుభవించాలనుకుంటే, నీవు ఇప్పుడే నిత్య జీవమును పొందుకోవాలనుకుంటే, మరియు వస్తువులతో ఏర్పడే బంధాన్ని చేధించుకోవాలనుకుంటే నీకున్న ఒకే ఒక్క మార్గము– నీ పరలోకపు తండ్రితో సంబంధమును పెంపొందించుకొనుట.

యోహాను తన మొదటి పత్రిక 5:20లో వ్రాస్తున్నది.

*"...మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్న వారమై సత్యవంతునియందున్నాము."*

జీవితమంటే పెద్దవి, గొప్పవి, ఖరీదైనవి, క్రొత్తవి, అందమైనవి మరియు బలమైనవి కలిగియుండుట కాదు. జీవితమంటే తండ్రిని ఎరుగుట! మరియు యేసు "...తండ్రీ, వారు నీతో సన్నిహిత సంబంధము కలిగియుండాలి" అని ప్రార్థించుచున్నాడు.

**రెండవ ప్రార్థన మనవి రక్షణ భద్రపరచబడుట**

2 గూర్చి 9 మరియు 10 వచనములు.

*"నేను వారికొరకు ప్రార్థన చేయుచున్నాను; లోకము కొరకు ప్రార్థన చేయుటలేదు, నీవు నాకు అనుగ్రహించి యున్న వారు నీ వారైనందున వారికొరకే ప్రార్థన చేయుచున్నాను. నావన్నియు నీవి, నీవియు నావి; వారియందు నేను మహిమపరచబడి యున్నాను."*

అయితే ఇక్కడ మొదటిగా మనము సవరించుకోవలసిన పొరపాటు ఆలోచన ఏమనగా, యేసు కేవలము శిష్యుల కొరకే ప్రార్థించుచున్నారు. కనుక మిగిలిన ప్రపంచమును గూర్చిన ఆలోచన ఎంత మాత్రము లేదన్నది. అయితే సత్యమేమిటంటే, ఒకవేళ యేసు లోకము గురించి ఆలోచించకపోతే 'మీరు సర్వ ప్రపంచములో నాకు సాక్షులై యుండుడి' అని తనను వెంబడించు వారికి చెప్పియుండేవాడు కాదు.

ఆయన తప్పకుండా మన సంరక్షణ కొరకు మరియు భద్రత కొరకు ప్రార్థించుచున్నారు. కాని ప్రపంచము కొరకు కాదు అన్నది ఇక్కడి విషయము.

11,12 వచనములు కూడా చదవండి.

*"నేనికను లోకములో ఉండను గాని వీరు లోకములో ఉన్నారు; నేను నీ యొద్దకు వచ్చుచున్నాను. పరిశుద్ధుడ వైన తండ్రీ, మనము ఏకమై యున్నలాగున వారును ఏకమై యుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన వారిని నీ నామమందు కాపాడితిని, నేను వారిని భద్రపరచితిని. గనుక లేఖనము నెరవేరునట్లు నాశన పుత్రుడు తప్ప వారిలో మరి ఎవడును నశింపలేదు."*

ఇప్పుడు, ఒకరు యూదా వైపు చూస్తూ, "ఆహా! యేసు తన గొఱ్ఱెలనన్నిటిని సురక్షితముగా ఇంటికి చేర్చలేకపోయెను" అని చెప్పవచ్చు.

అయితే ఈ వచనములో యేసు చాలా స్పష్టముగా యూదా తన సంబంధి కాదు అని తెలియజేస్తున్నాడు. ఆయన మొదట రక్షించబడి తరువాత రక్షణ కోల్పోయినవాడు కాదు– ఆయన చాలా నేర్పుగా శిష్యుడుగా నాటక మాడాడు కాని చివరికి తన గురువునే ఒక బానిస వెలకు అమ్మివేసాడు.

యేసు తన ఎన్నిక చేసిన ప్రజల యొక్క సంరక్షణను తన తండ్రికి అప్పగిస్తున్నాడు. ఆయన మనలను తండ్రి చేతిలో ఉంచుచున్నాడు. అందుకే యేసుక్రీస్తునకు చెందిన వారెవ్వరూ నశించిపోరు!

ఎటర్నల్ సెక్యూరిటీ అనే పుస్తకములో స్టాన్లీగారు వ్రాసినది నాకు ఎంతగానో నచ్చినది.

క్రీస్తు నశించిన దానిని వెదకి రక్షించుటకు వచ్చినప్పుడు మనము ఏదో రీతిగా మరలా రక్షణను కోల్పోతే– క్రీస్తు వచ్చి ఉపయోగము లేనట్లే– కాని మనము రక్షించబడినప్పుడే ఆ రక్షణ కోల్పోకుండా ఉండుటకు అప్పటికప్పుడే పరలోక గృహమునకు తీసుకొని వెళ్లిపోవుట జ్ఞానయుక్తమైన ఆలోచన అవుతుందా? మనలను ఇక్కడే ఉండునట్లు చేయడం సరియైనదేనా?

11వ వచనము మళ్ళీ చూడండి.

*"...పరిశుద్ధుడవైన తండ్రీ,... వారిని కాపాడుము."*

జాన్ ఆర్టిజ్ వారు తనకు మరియు సర్కసులో తాడుపై నడచు వ్యక్తికి మధ్య జరిగిన సంభాషణ ఇలా చెప్పాడు. 'తాడుపై నడచునప్పుడు ప్రమాదవశాత్తూ పడిపోతే ప్రాణాలు పోకుండా కాపాడుటకు వారి క్రింద వల ఏర్పాటు చేయబడి వుంటుందని' చెప్పాడు. దానితో పాటు

“ఆ వల మమ్ముల్ని పడిపోకుండా చేస్తుంది. ఒకవేళ ఆ వల లేదనుకోండి మేము, భయపడిపోయి ఇంకా ముందుగానే పడిపోతాము. ఆ వల లేకపోతే మేము చేసే వాటిలో కొన్ని చేయడానికి మాకు ధైర్యమే చాలదు. అ వల ఉన్నది కనుక మేము రెండుసార్లు అటు ఇటు నడువగలుగుతాము. నేనొకసారి మూడుసార్లు తిరగగలిగాను– ఇదంతా ఆ వల వలననే!” అన్నాడు.

ఆర్టిజ్ దీనిలో గ్రహించినది ఏమిటి?

మనకు దేవునియందు భద్రతయున్నది. మనము ఆయన బాహువులలో యున్నప్పుడు ఆయన కొరకు గొప్ప పనులు చేయు ధైర్యము కలుగుతుంది. మనము పరిశుద్ధులుగా నుండుటకు, విధేయలగుటకు ధైర్యము చేయగలుగుతాము. ఎందుకంటే మనము పడిపోతున్నప్పుడెల్లనూ దేవుని నిత్యహస్తము మనలను కాపాడును అని మనము ఎరిగియుందుము కనుక.

నిజానికి ప్రార్ధన వ్యక్తిగత పరిశుద్ధత మరియు ప్రభావమును గూర్చి చెబుతుంది.

**మూడవ ప్రార్థనా మనవి**

3. రక్షణ వెలుగులో యేసు ఇప్పుడు ప్రపంచములో నున్న మన పరిశుద్ధతను గూర్చి ప్రార్థిస్తున్నాడు.

15 నుండి 17 వరకు చదవండి.

***“నీవు లోకములో నుండి వారిని తీసికొనిపోమ్మని నేను ప్రార్థించుటలేదు గాని దుష్టుని నుండి వారిని కాపాడుమని ప్రార్థించుచున్నాను. నేను లోక సంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు. సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము; నీ వాక్యమే సత్యము”***

17వ వచనములో “ప్రతిష్ట చేయుము” అన్న పదము గ్రీకులో “హగియాసన్” అనగా దాని అర్ధము “పరిశుద్ధ పరిచర్య కొరకు ప్రత్యేకించబడుట”. యేసు 19వ వచనములో “…వారి కొరకు నన్ను ప్రతిష్ఠ చేసికొనుచున్నాను.”

యేసు ఎలా పరిచర్య కొరకు ప్రత్యేకింపబడినాడో అలాగుననే విశ్వాసియు పరిచర్య కొరకు ప్రత్యేకింపబడినాడు. మనము లోకములో ఉన్నవారము కాని లోకము వంటి వారము కాము.

విశ్వాసులు లోకములో సంబంధము కలిగియున్ననూ లోకముచేత, నాశనము చేయబడకుండునట్లు యేసు ప్రార్థించుచున్నాడు.

ప్రియులారా, మనము లోకమును జయించలేకపోవుటకు గల ఒక ప్రాథమికమైన కారణము మనమే విధమైన ప్రత్యేక జీవనవిధానములను కలిగియుండక పోవుటయే! హోవార్డు హెన్డ్రీ చెప్పినట్లుగా “నీవు లోకరీతులను ఎంతగా అనుసరిస్తే క్రీస్తు ప్రభావము అంతగా నీలోనుండి తొలగిపోతుంది.”

ఇప్పుడు వ్యక్తిగత “హగియాసన్” లేక ప్రత్యేకింపబడుట అన్నది క్లిష్టమైన విషయము. ఇది లేఖనములలో స్పష్టముగా వ్రాయబడిన సంగతులతో పాటు సోదాహరణముగా చెప్పబడిన సంగతులను కూడ వ్యక్తీకరించుచున్నది. ప్రతివిశ్వాసి తనకు తాను నిర్ధారించుకొనవలసియున్నది.

**మంచి చెడులను గ్రహించుటకు సహకరించు ఏడు నియమాలు**

కొన్ని రోజుల క్రితమే ఈ విషయములలో మనకు సహకరించగల విషయాన్ని డొగ్లాసు మాగ్లాకిన్ ప్రచురించాడు. ఆయన బైబిలులో ఒక విశ్వాసి ఏది సరైనదో ఏది కాదో అని నిర్ణయించుకొనుటకు అవసరమైన దిశానిర్దేశమునకు సంబంధించిన ఏడు నియమాలను తెలియజేసాడు. నేను లోకము చేత నాశనము కావించబడకుండా లోకముతో సంబంధము కలిగియుండి లోకమును ఎలా జయించగలను?

**మొదటి నియమము– ప్రయోజనకారిత్వం.**

1. ప్రయోజనకారిత్వం అనగా, విలువలు మరియు ప్రాముఖ్యతలను అభివృద్ధి చేసుకొనుట .

సమయమును మరియు శక్తిని ఉపయోగించుకో గలిగినప్పటికీ అతిప్రాముఖ్యమైన వాటికి విఘాతము కలిగించనీయకుండ చూచుకోవాలి.

పౌలు ఫిలిప్పీ పత్రిక 1:9లో వ్రాసినట్లు,

***"మీరు శ్రేష్ఠమైన కార్యములను వివేచింపగలవారగుటకు"*** మంచి అనుకొన్నది; శ్రేష్ఠమైనది కాకపోవచ్చును.

**రెండవ నియమము– దాస్యత్వము**

2. దాస్యత్వము ఏదో ఒక శక్తి క్రిందకు తీసుకొని రాబడడము అనే ఆలోచన అనగా ఒక అలవాటు లేక క్రియ యొక్క ఆధీనములోనికి వెళ్లిపోవుటయే దాస్యత్వము. 1కొరింథీ 6: 12లో పౌలు వ్రాసినది.

***"...అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని నేను దేనిచేతను లోబరచుకొనబడనొల్లను."***

**మూడవ నియమము– సుసంపన్నత**

3. ఇది ప్రత్యేకింపబడుటలోని మంచి ప్రయోజనము. 1కొరింథీ 10: 23లో పౌలు ఇలా ప్రకటించుచున్నాడు.

***"అన్ని విషయముల యందు నాకు స్వాతంత్రము కలదు గాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్రము కలదు గాని అన్నియు క్షేమాభివృద్ధి కలుగజేయువు."***

పౌలు చెప్పేది ఏమంటే, నీవు ఏదైనా చేయవచ్చు అయితే దేవుని ఆజ్ఞను మీరుచున్నావా లేక దేవునితో నడుచు నడకను తప్పిపోవుచున్నావా అనేది గమనించుకోవలెను.

నీ వ్యక్తిగత క్షేమాభివృద్ధికి బలమైన శత్రువు టెలివిజన్ అని నేను నమ్ముతాను. ఒక సాధారణ అమెరికా పౌరుడు టెలివిజన్‌లో అనాలోచితంగా, లక్ష్యం లేకుండగా ఒక చానెల్ నుండి మరొకదానికి మారుతూ రోజుకి దాదాపు నాలుగు గంటలు వీక్షిస్తాడని తాజా గణంకాలు తెలియజేస్తున్నాయి. ఈ సుసంపన్నత నియమము నీ జీవితమును పునరుజ్జీవింప జేయాలి! వారములో అదనంగా 15 నుంచి 20 గంటల సమయంలో నీవేమి చేయవచ్చునో ఊహించుకో. నీవు ఉత్తరములు వ్రాయవచ్చు. సంభాషించవచ్చు. నడుస్తూ వ్యాయామం చేయవచ్చు. పరిచర్యలో పాలుపంచుకొనవచ్చును.

**నాల్గువ నియమము– ఔన్నత్యము**

1కొరింథీ 10: 31లో పౌలు చెప్పినది.

***"కాబట్టి మీరు భోజనము చేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి."***

మన ప్రతి ప్రవర్తన వలన దేవుని ఘనత నాశనమైపోతుంది. అని ప్రతి విశ్వాసి గ్రహించుకోవాలి. మనము ఎంత సంపాదించుకోవాలి అన్నది కాక ఎంతగా మనము దేవుని పేరును మరియు లక్షణములను ఘనపరచగలమో చూచుటయే మన గురి కావలెను.

**ఐదవ నియమము– అభ్యంతరపడుట**

1కొరింథీ 8: 13లో పౌలు వ్రాస్తున్నది. ***"...భోజన పదార్థము వలన నా సహోదరునికి అభ్యంతరము కలిగిన యెడల..."*** (అనగా అది అతని విశ్వాసమును పాడుచేసినట్లయితే)

***"...నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండుటకై నేనెన్నటికిని మాంసము తినను."***

బలహీనమైన మరియు నూతనముగా క్రైస్తవ విశ్వాసులను సంరక్షించే బాధ్యత నీది మరియు నాది అనేదే ఈ నియమము. అభివృద్ధి చెందిన క్రైస్తవులు వారి బాధ్యతను హృదయపూర్వకముగా నిర్వర్తించదలచిన యెడల వారు ఇతరులు తొట్రిల్లునట్లు మరియు పడిపోవునట్లు చేయు ప్రతి దానిని తమ జీవితముల నుండి తీసివేసికొనుటకు ప్రయత్నిస్తారు. నీ సహోదరుని పర్వతపు అంచు వరకు తీసికొని వెళ్లి అక్కడ నుండి నీవు జారి పడిపోతావు అని తెలియజెప్పడము

కన్నా నీ పరిశుద్ధత మరియు నిష్కపటంతో కూడిన జీవన విధానము వలన వారిని సంరక్షించాలి అనే ఆశయము కలిగియుండాలి.

**ఆరవ నియమము– చిక్కులో పడుట**

2తిమోతి 2: 4, 5 వచనములలో తన యౌవ్వన ఆత్మీయ కుమారుడైన తిమోతికి పౌలు వ్రాసినది చూడండి.

> ***"సైనికుడెవడును యుద్ధమునకు పోవునప్పుడు, తన్నుదండులో చేర్చుకొనిన వానిని సంతోషపెట్టవలెనని యీ జీవన వ్యాపారములలో చిక్కుకొనడు. మరియు జెట్టియైనవాడు పోరాడునప్పుడు, నియమ ప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు."***

మీలో కొంత మంది యేసుక్రీస్తును సేవించుటకు సమయమివ్వలేనంతగా మీ జీవన వ్యాపారములలో చిక్కుకొని పోతున్నారు. అతి కష్టముగా ఉదయపు ఆరాధనకు ఒక గంట సమయము కేటాయించ గలుగుచున్నారు. అందుకే "మీరు చిక్కుకు పోయినారని" చెబుతున్నాడు.

మీలో కొందరు ఇక్కడే ఉన్నారు కాని మీ మనస్సు ఆదివారము ఉదయము వార్తపత్రికలో వచ్చిన స్టాకు మార్కెట్ పట్టికపై యున్నది. మీ మనస్సు ఎల్లప్పుడూ భూమిపై మీ ఆర్థిక సామ్రాజ్యమును నిర్మించుకోడానికే తిరుగాడుతూ యున్నది. అందుకే పౌలు "మీరు చిక్కుకొనియున్నారు" అంటున్నాడు.

**ఏడవ నియమము – సందిగ్ధము**

"సందిగ్ధము'' అంటే "రెండు ఆలోచనల మధ్య తేల్చుకోలేకపోవడము; ఖచ్చితమైన నిర్ణయము తీసికొనలేకపోవడం. సందేహించడం."

రోమా 14: 22, 23లో పౌలు చెప్పినది వినండి.

విగ్రహములకు అర్పించిన వాటిని తినాలా లేక త్రాగాలా అన్న విషయమునకు ఇది చక్కటి వాక్యభాగము– నేడు ఆ సందర్భము లేకపోయినా, నియమము మాత్రము నేటికినీ యున్నది.

> ***"నీకున్న విశ్వాసము దేవుని యెదుట నీ మట్టుకు నీవే యుంచుకొనుము; తాను సమ్మతించిన విషయములో తనకు తానే తీర్పు తీర్చుకొననివాడు ధన్యుడు. అనుమానించి తినిన యెడల విశ్వాసము లేకుండ తినును, గనుక దోషియని తీర్పునొందును. విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము."***

ఇంకొక మాటలో చెబితే, బైబిలు ఖచ్చితముగా తెలియజేయని విషయములలో, దేవుడు ఏమి చేయమని చెబుతున్నాడో నీకు ఖచ్చితముగా తెలియనప్పుడు అది చేయకుండుటే మంచిది!

పౌలు సువార్తీకరణ పదములలో నుండి తీసివేయబడిన ఒక పదమును 22వ వచనములో వ్రాస్తున్నాడు. దానికి మీ "నమ్మికకు'' వదిలి వేస్తున్నానని అంటున్నాడు. మీకు నమ్మశక్యముగా ఉన్నదా?

- వ్యాపారవేత్త మీ పద్దులు నమ్మకముగా తెలియజేస్తున్నారా?
- యౌవ్వనస్తులారా మీరు కేవలము క్రైస్తవులనే వివాహము చేసుకొనుచున్నారా?
- యౌవ్వనస్తులు మీరు మీ వివాహ సంబంధమును పరిశుద్ధముగా కొనసాగించుచున్నారా?
- వివాహితులు మీ వివాహము జీవము కొరకేనా?

వివాహ ఒడంబడికలను విని జేమ్సు బోయిసు చెప్పినది. అది అవిశ్వాసులు తమకు అనుకూలముగా తిరిగి వ్రాసుకున్న ఆచార ఒడంబడికలు. "వారు జీవితాంతము వరకు అని కాక

“మేము ప్రేమ నిలిచి యున్నంత వరకు ఒకరిని ఒకరము ప్రేమపూర్వకముగా సంరక్షించుకుంటాము” అనే ప్రతిజ్ఞను చేస్తారు.

యేసుక్రీస్తు నీ జీవితము పరిశుద్ధత కొరకు, ప్రత్యేక సాక్ష్యార్థముగా మరియు పరిచర్యలో క్రియాశీలముగా యుండునట్లు ప్రత్యేకింపబడాలని ప్రార్థిస్తున్నాను. “పరలోకపు తండ్రీ, నీ వాక్యముతో వారిని శుద్ధిచేయుమని ప్రార్థిస్తున్నాను!”

పీటర్ మార్షల్ గారు యునైటెడ్ స్టేట్స్ సెనెట్ చాపెల్ అధికారి. పాస్టరు మరియు స్కాట్స్‌మన్ అయిన ఈయన ఉపదేశమును వినడానికి వాషింగ్టనులోని చర్చి మొత్తం నిండిపోతుంది. ఆయన యౌవ్వన వయస్సులోనే చనిపోయాడు. ఆయన భార్య కాథరిన్ ప్రఖ్యాత రచయిత్రి అయినది. ఆమె వ్రాసిన క్రిస్టీ అనే నవలను, టెలివిజన్ వాళ్లు సీరియల్‌గా కూడ తీసినారు. పీటరు అకాల మరణము, ఆమెను జీవితములో విషాదము కాదు గాని ఒక బహుమానము అని గ్రహించు కొనునట్లు చేసినది అని ఆమె చెప్పింది. ‘ఎంత కాలము వ్యక్తి జీవించాడు అన్నది కాదు ఆ వ్యక్తి ఎలా జీవించాడు’ అన్నది ముఖ్యము.

ప్రతి ప్రతిష్ఠించబడిన, శుద్ధిచేయబడిన జీవితము ఒక బహుమానమగును!

### నాలుగవ ప్రార్థన మనవి మన సంఘములో ఐక్యత

యోహాను 17: 20, 21 వచనములు గమనించండి.

***“మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను.”***

ప్రార్థన ఐక్యత కొరకే కాని ఏకరూపకత్వము కొరకు కాదు. మనము పునరుత్పత్తి కొరకు దేవునిచే పిలువబడ్డాము కాని మనలను పోలిన వారిని కాదు.

ఈ ఐక్యత సత్యముపై ఆధారపడినది అందుకే 17వ వచనము సత్యము యొక్క అవసరతను మొదట తెలియజేస్తుంది. దేవుని వాక్యము యొక్క సత్యమునందు నిలిచియుండు వారిలో ఐక్యత యుండును.

అనేకులు “ఐక్యత” అన్న పదము చూచినప్పుడు, వెంటనే “మనము అన్ని సంఘ శాఖలను ఒక దగ్గరకు పిలిచి లోకమునకు ఐక్య సంఘముగా చూపించడము” అనుకుంటారు.

సంఘములు మరియు సంఘశాఖల మధ్య యేసుక్రీస్తును గూర్చిన అవగాహన వల్లే అనగా సత్యము, పరిశద్ధత ననుసరించి ఐక్యత ఏర్పడుతుంది.

న్యూస్ వీక్ అనే పత్రిక ప్రొటెస్టెంటు సంఘశాఖలను గూర్చి ఆగష్టు 1993లో వ్రాసిన వ్యాసాన్ని నేను చదవడం జరిగింది.

“ప్రొటెస్టెంట్ సంఘము సభ్యుల కొరతతో పాటు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనుచున్నది”

ఇంకా ఆ రచయిత వ్యాసములో ఆధ్యాత్మిక జ్ఞానము లేకపోవడం ఈ ప్రధాన సంఘశాఖలు తమ ప్రాధాన్యతను కోల్పోవుటకు గల కారణమని తెలియజేసాడు.

నీవు పట్టించుకొనకపోతే – మరి ఎవరు పట్టించు కుంటారు?!

కనుక అన్ని సంఘశాఖలను ఒక్కచోటికి చేర్చడం వలన ఏ ఉపయోగము ఉండదు. మూడి సంఘమునకు చెందిన ఇర్విన్ లడ్జరు ‘‘సమాధులను ఒక్క చోటికి చేర్చడం వలన పునరుత్థానమును తీసుకురాలేము” అన్న విషయం నాకు నచ్చింది అంటాడు.

యేసుక్రీస్తు దైవత్వము, పునరుత్థానము, ఆయన వాక్యమే ప్రాథమిక అధికారమును కలిగియున్నదని, ఆయన పునరాగమనము, పరలోకము మరియు నరకము మొదలగునవి నిజమని ఎరిగియుండికూడ ఇంకను ఐకమత్యం కలిగియుండక మనలో మనము విభాగింపబడుటకు చూస్తాము.

ఆపరేషన్ వరల్డ్ అనేవారు ఉక్రెయిన్‌లో సంఘము ఎదుర్కొనుచున్న హింసలను గూర్చి అధ్యయనము చేసి కనుగొన్న సత్యము, స్వాతంత్ర్యము కొన్ని సమస్యలను తీసుకొని వచ్చింది. కమ్యూనిస్టు హింసల సమయములో కొందరు క్రైస్తవులు లంచము చేత మరియు బెదిరింపు చేత గూఢచారులుగా మార్చబడ్డారు. ఇది నమ్మకమైన విశ్వాసులకు ఎవరు అమ్ముడుపోయారో, లొంగిపోయారో, సంయుక్తపర్చబడ్డారో లేక హింసకులతో కలిసిపోయారో తెలుసుకోవటం పెద్ద పరీక్షగా మారింది. ఇది వారి సమస్యలలో ఒక భాగం. లోకము గమనించునట్లు పాపములను క్షమించు విషయములో సంఘము మాదిరికరముగా నున్నదా?

మొదటి శతాబ్దములో, తార్సువాడైన సౌలును క్షమించి సంఘములో చేర్చుకోవాలా వద్దా అన్నది సంఘము ఎదుర్కొన్న మొదటి పరీక్ష!

సంఘము లోకమునకు దేనిని ప్రతిబింబిస్తుంది? ముఠా కక్షలనా, దెబ్బలాటలనా, పందెములనా, మరియు గర్వమునా–లేక, క్షమాపణ, దయ, నమ్మకత్వము మరియు సత్యమునా? ఏది ఐక్యతకు మరియు లోకమును జయించుటకు సరిపోతుంది?!

23వ వచనం చూడండి.

***"వారి యందు నేనును నాయందు నీవును ఉండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున...*** (అనగా ఏకములోనికి) ***...నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడ ప్రేమించితివనియు, లోకము తెలిసి కొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని."***

యేసు తన తండ్రి ఇంటికి తిరిగి వెళ్ళుచున్నానని చెబుతున్నాడు. ఈ ప్రార్థనలో ఆయన " నా వెంట నా శిష్యులు కూడ నీ ఇంట ఉండవలెనని కోరుకొనుచున్నాను." అని తండ్రిని ప్రార్థిస్తున్నాడు.

మనము భూమిపై ఎక్కువ కాలము బ్రతకాలని ప్రార్థిస్తాము– యేసు, మనము ఆయనతో పరలోకములో ఉండాలని ప్రార్థిస్తున్నాడు. మనమిక్కడ ఉండాలను కుంటున్నాము– ఆయన మనలను అక్కడ ఉంచాలనుకుంటు న్నాడు! ఎంత ఆశ్చర్యము!

సరే ఇప్పుడు మనము ఈ పవిత్ర ప్రార్థనా గది నుండి బయటకు వద్దాము. రక్షకుడు తన హృదయములోని ఆకాంక్షను తండ్రికి తెలియచేయుట వినే గొప్ప అర్హతను మనం పొందుకున్నాము. ఆయన నీ కొరకు మరియు నా కొరకు ప్రార్థించాడు. అయితే ఆయన మనవులేమిటి? మన అర్హతలేమిటి?

- తండ్రితో సన్నిహిత సంబంధము
- రక్షణ భద్రత
- ప్రపంచములో శుద్ధత, మరియు
- సంఘములో ఐక్యత.